# సమస్యల'తోరణం'

- సుశ్రీ.

ప్రతిసారిలా కాకుండా ఈ సారి కచిక పదాలకి, లేదా వాక్యాలకి (ఎటునుండి చదివినా ఒకే మాట వచ్చే పదములు/వాక్యములు - Palindromes) సంబంధించిన సమస్యలను మీకు అందిస్తున్నాను. క్రింద నీయబడిన ఆధారములతో ఆ పదాలను కనుక్కోండి.

1. రావేమయ్యా భగవంతుడా? అని అడగడం. (4+3 అక్షరములు)
2. తమ పుత్రుని జనులు పొగుడుతుంటే ఆ తల్లిదండ్రులకు కలిగేది. (3 అక్షరములు)
3. తెనాలి వాస్తవ్యుడు, గార్లపాటి వారి కవి 'భువన విజయాల' వెనుక దిగ్గజం ... ఈ కవిగా కూడా ప్రసిద్ధుడు. (5 అక్షరములు)
4. రాముడు ఈ సైన్యంతోనే రావణుని గెలిచింది. (5 అక్షరములు)
5. నీటిలో పుట్టినదని అర్థం వచ్చే పేరు. ఏమిటది? (3 అక్షరములు)
6. దీని సౌందర్యం కాటుకతో ఇనుమడిస్తుంది. (3 అక్షరములు)
7. మహాభారతములో దుర్యోధన, దుశ్శాసనుల కిరాతక పర్వానికి పరాకాష్ట - నిండు సభలో ద్రౌపది యొక్క ---లను ఊడదీయబోవడమే. (3 అక్షరములు)
8. 'ఆంధ్రప్రదేశ్‌లోని ఓ జిల్లాలో నిద్రపోవడం' అంటే బాంబుల మంచముపై పడుకోవడమే! (3+1+3 అక్షరములు)
9. షడ్రుచులలో ఒకటి. (3 అక్షరములు)
10. అందువలన, కావున అర్థాన్నిచ్చే మాట. (3 అక్షరములు)

సమాధానములు పంపుటకు ఆఖరుతేది మార్చి 15. మీ సమాధానములను తపాలా ఉత్తరముద్వారా గాని, **e-mail** ద్వారా గాని క్రింది చిరునామాకు పంపవచ్చు.

Mailing Address:
**Editor,**
**Sanghamitra,**
**12450 Lyric Ct.**
**Saint Louis**
**MO 63146.**

**e-mail : susri@sanghamitra.org**
**or**
**ainapura@yahoo.com**